# Lecture on National Education Policy; Aspirations and Challenges with special focus on Languages - by Prof.L.Ramamurthy, CIIL -Mysore

19-11-2019

ప్రొ. ఎల్. రామమూర్తి గారు (CIIL, మైసూర్) జాతీయ విద్యా విధానం, ప్రత్యేకంగా భాషల గురించి ద్రావిడ వర్సిటీలోని భాషాశాస్త్ర శాఖ నందు నిర్వహించిన సమావేశంలో ప్రసంగించడం జరిగింది. భారతదేశం బహు భాషల సమ్మేళనం అని భారతదేశంలో జాతీయ విద్యావిధానం అనేది విద్యార్థి జ్ఞానార్జన చేయడానికి అద్భుతంగా పనిచేస్తుందని వివరించారు. భారతదేశంలో జాతీయ భాష విధానం లేదు. ఎందుకంటే ఇక్కడ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో భాష అధికారికంగా అమలులో ఉంది. ఇదే కాకుండా వందలకొలది గిరిజన భాషలు, ఇవన్నీ కలిసి భారతదేశాన్ని ఒక బహు భాషా దేశంగా, సంస్కృతి, సంప్రదాయాల నడుమ విద్యను వైవిధ్యంగా తీర్చిదిద్దుతున్నారు అన్నారు. ఇక జాతీయ విద్యా విధానం గురించి మాట్లాడుతూ ఇక్కడ విద్యావిధానం ఎక్కువగా మాతృభాషలో విద్యా బోధన విధానాన్ని అవలంబిస్తూ తద్వారా చిన్నతనంలోనే విద్యార్థికి కావలసిన జ్ఞానాన్ని, చదువును అందిస్తుందని తెలిపారు. అంగన్వాడి విద్యా విధానం నుండి విశ్వవిద్యాలయ విద్యా విధానం వరకు ఇక్కడ ఒక విద్యార్థిని ఎలా చదువుకు సన్నద్ధ పరిచాలో ఆ పద్ధతులను చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో స్కూల్ ఆఫ్ హ్యూమన్ అండ్ సోషల్ సైన్స్ డీన్ ప్రొ. గణేషన్ అంబేడ్కర్ గారు, స్కూల్ ఆఫ్ కంపారటివ్ లిటరేచర్ అండ్ ట్రాన్స్లేషన్ స్టడీస్ డీన్ ప్రొ. సుశీలగారు, భాషాశాస్త్ర శాఖాధ్యక్షులు డా. కేశవమూర్తి గారు, డా. శ్రీ కుమార్ గారు, డా. ప్రసాద్ నాయక్ గారు, చరిత్ర శాఖాధ్యక్షులు డా. అరవింద్ కుమార్ గారు, డా. హర్షవర్ధన్ గారు, తమిళ్ శాఖ నుండి డా. పద్మనాభన్, డా. గణేష్ మూర్తి, డా. మారియప్పన్ మరియు ఇతర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

 